ప్రజాశక్తి

గురువారం 16 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సభా వేదికపై నాయకుల అభివాదం, హాజరైన ప్రజలు

బిఆర్‌టిఎస్ రోడ్డులో భారీ ప్రదర్శన

ఎర్ర సంద్రం...

ఎర్రసైన్యం కదం తొక్కింది. నదీ ప్రవాహంలా ముందుకు సాగింది. సముద్రపు కెరటంలా ఎగసింది. పాలకుల విధానాలపై సునామిలా విరుచుకుపడింది. సింహంలా గర్జించింది. ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే పతనం తప్పదని హెచ్చరించింది. ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకు వచ్చింది. విజయవాడ నగరంలో బుధవారం సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి మహా ప్రదర్శన, బహిరంగ సభలు....పాలకుల ప్రైవేటీకరణ, రాష్ట్రానికి మోడీ చేసిన ద్రోహీకరణ, మోసీకరణలను ఎత్తి చూపాయి. సింగ్‌నగర్లోని ఎంబి స్టేడియంలో బహిరంగ సభ సందర్భంగా రెడ్ డ్రెస్ వాలంటీర్లు నిర్వహించిన కవాతు పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. సిపిఎం శ్రేణులు, అభిమానులు, సానుభూతిపరులు, అభ్యుదయవాదులు వేలాదిగా తరలివచ్చి బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుండి స్టేడియం వరకు నిర్వహించిన మహా ప్రదర్శన నగర ప్రజలను ఆశ్చర్యచకితులను చేసింది. మళ్లీ పూర్వపు రోజులను గుర్తుచేసింది. మూడు కిలో మీటర్ల మేర సాగిన భారీ ప్రదర్శన ఎంతో క్రమశిక్షణగా సాగడం నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. వినూత్న కళా రూపాల ప్రదర్శనలు చూపురులను కట్టపడేశాయి. రెడ్ శాల్యూట్ నినాదంతో ముందుకు సాగిన ఈ 'ప్రవాహం'లో నేతలు...ప్రజలకు అభివాదం చేస్తూ 'మీకు తోడు మేమున్నాము' అంటూ భరోసా కల్పించారు.

- 'ప్రజా రక్షణ భేరి'తో ఎరుపెక్కిన నగరం
- ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించిన సిపిఎం శ్రేణులు
- రెడ్ డ్రెస్ వాలంటీర్ల భారీ కవాతు
- వినూత్న కళా ప్రదర్శనలు
- పాలకుల గుండెల్లో రైళ్లు

(పూర్తి వివరాలు, దృశ్యాలు మెయిన్- టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ప్రదర్శనలో పూల వర్షం

దశలవారీగా వరికపూడిశెల పూర్తి

వరికపూడి శెల ప్రాజెక్టు నమూనానుపరిశీలిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- 100 పడకల స్థాయికి మాచర్ల సిహెచ్‌సి
- మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశాం
- మాచర్లలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి
- సభకు భారీగా హాజరైన జనసందోహం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడులో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 34 గ్రామాలకు 1.04 లక్షల ఎకరాలకు సాగు నీరు, లక్ష మంది ప్రజలకు సాగు నీరు అందించేందుకు ఉద్దేశించిన వరికపూడిశెల ఎత్తిపోతల పథకాన్ని దశల వారీగా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ పథకం కింద రూ.340.26 కోట్లతో చేపడుతున్న వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి సిఎం జగన్ బుధవారం మాచర్లలో శంకుస్థాపన చేశారు. మాచర్లలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల స్థాయికి పెంచేందుకు అనుమతిస్తున్నట్టు ఈ సందర్భంగా సిఎం

2లో

చలన చిత్రోత్సవాల సందర్భంగా నత్యం చేస్తున్న చిన్నారులు

కొనసాగుతున్న అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి

చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం బుధవారం రెండోరోజుకు చేరింది. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్‌లో ఏవీఎస్ కళావేదికపై జరుగుతున్న ఉత్సవంలో వరుసగా ది ఛాంపియన్, దడా, మిస్టర్ బోన్స్ చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతూ చలన చిత్రోత్సవాల్లో పాల్గొనేందుకు గురువారం పలువురు సినీ ప్రముఖులు రానున్నట్లు తెలిపారు. బింబిసార చిత్రం ఫేమ్ బేబీ శ్రీదేవి, ఈటీవీ సీరియల్ మనసు మమత ఫేమ్ శ్రీదివ్య, భగవంత్ కేసరి ఫేమ్ మాస్టర్ పుష్కర్, నంది అవార్డు గ్రహీత, పాటల రచయిత, దర్శకుడు డి.శ్రీనివాస్ తదితరులు హాజరవుతారన్నారు. చలన చిత్రాల ప్రదర్శనను సొసైటీ కార్యదర్శి బొల్లిముంత కృష్ణ, లాలితానంద్, మురళి, చిన చౌదరి, కనపర్తి రత్నాకర్, మునిపల్లి శ్రీకాంత్ పర్యవేక్షించారు.

జగన్‌ను మళ్లీ సిఎం చేయాలి

వైసిపి సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభలో మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సిఎం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి భుజస్కందాలపైనా ఉందని మాజీ మంత్రి డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. వైసిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా పొన్నూరులోని ఆచార్య ఎన్జీరంగా విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన బహిరంగ సభకు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య అధ్యక్షత మహించారు. అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కాలర్ ఎగరేసుకుని తిరిగేలా సిఎం జగన్ పాలన అందించారని అన్నారు. గొర్రెలు, బర్రెలు కాసుకునే వాడికి మంత్రి పదవి ఇచ్చారంటూ తనను టిడిపి వారు హేళన చేశారని, పాలను అమ్ముకొని రూ.కోట్లను వారు సంపాదించలేదా? అని ప్రశ్నించారు. నాయీబ్రాహ్మణులను చంద్రబాబు గెటవుట్ అన్నారని, జగన్ మాత్రం టిటిడిలో సభ్యులుగా చేర్చారని, మత్స్యకారులను తోలు తీస్తాం అని చంద్రబాబు అంటే జగన్ మాత్రం రాజ్యసభకు పంపించారని అన్నారు. అరెస్టు భయంతో ఢిల్లీకి పారిపోయిన పప్పు లోకేష్ మనకు అవసరమా? అని వ్యాఖ్యానించారు. సినీ నటుడు ఆలీ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలు నాలుగు దిక్కుల్లాంటి వాళ్లని అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ 25 మంత్రుల్లో 17 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలేనని చెప్పారు. చంద్రబాబు పాలేరు పవన్ కల్యాణ్ అని, పవన్ కల్యాణ్ చెంచా మనోహర్ అని ఎద్దేవ చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని, పొన్నూరులో రోశయ్య గెలుపును ఎవరూ అపలేరని అన్నారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెన్నుబోయిన వేణుగోపాల్, ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడారు. ఎంపీలు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, నందిగాం సురేష్, ప్రభుత్వ సలహాదారు జూపూడి రమేష్, ఎమ్మెల్సీలు కె.రవి, పి.సునీత, ఎం.రాజశేఖర్, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు ఎ.సదాశివరావు పాల్గొన్నారు.

పల్నాడులో 195 డెంగీ కేసులు

- నరసరావుపేట ఏరియా ఆస్పత్రిలోనే నిర్ధారణ పరీక్షలు
- ప్లేట్‌లెట్లపై భయపెట్టేలా చెప్పే మాటలు నమ్మొద్దు
- పల్నాడు జిల్లా మలేరియా అధికారి

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికి 195 డెంగీ కేసులు నమోదైనట్లు జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్ తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐదేళ్ల చిన్నారి ఇవాంజలి, నవాజ్‌కుంటకు చెందిన వల్లెపు భాగ్యలక్ష్మి డెంగీతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చేరగా బాధితుల ప్రాంతాలను రవీంద్ర రత్నాకర్ బుధవారం పరిశీలించారు. నీటి నిల్వ డ్రమ్ములను, డ్రెయినేజీలు, నివాస గృహాలు, వెలుపలి పరిసరాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. వినుకొండ నుండి పనుల నిమిత్తం దర్శి వెళ్లగా అక్కడ ఇద్దరికీ డెంగీ సోకిందని తెలిపారు. నరసరావుపేట పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా డెంగీ నమోదైనట్లు చెప్పారు. పిహెచ్‌సి, ఎంఎల్‌హెచ్‌పి కేంద్రాల్లో, ప్రైవేట్ ఆస్పత్రుల్లో, ల్యాబుల్లో డెంగీ నిర్ధారణ పరీక్షలు లేవని, జిల్లా కేంద్రం నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో మాత్రమే డెంగీని నిర్ధారించే ఎలీసా పరీక్షలు ఉన్నాయని స్పష్టం చేశారు. పిహెచ్‌సిలో రాపిడ్ కిట్స్ ద్వారా డెంగీ లక్షణాలను ప్రాథమికంగా గుర్తిస్తారని అన్నారు. డెంగీ జ్వరం వచ్చినప్పుడు ప్లేట్లెట్స్ 30 వేలకు తగ్గితనే ఆస్పత్రిలో ఉండి వైద్యం పొందాల్సి వస్తుందని, ప్రైవేటు ఆస్పత్రుల్లో చెప్పే మాటలు నమ్మొద్దన్నారు. హఠాత్తుగా తీవ్రంగా జ్వరం రావడం, భరించలేని తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, వాంతులు, చర్మంపై దద్దులు, కనుగుడ్లు తిప్పలేని నొప్పులు ఉన్నప్పుడు మాత్రమే డెంగీ లక్షణాలుంటే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దోమ వల్ల డెంగీ వస్తుందని, వినుకొండ పరిసర ప్రాంతాల్లో పరిశీలించగా డెంగీ దోమ లార్వా లేదని చెప్పారు. పరిశీలనలో కె.రామాంజనేయులు, వెంకట సుబ్బయ్య, బాలస్వామి, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నీటి నిల్వలను పరిశీలిస్తున్న రవీంద్రరత్నాకర్

దశలవారీగా వరికపూడిశెల పూర్తి

సభలో సిఎం జగన్ మోహన్‌రెడ్డి అభివాదం

సిఎంకు వరికపూడిశెల నమూనా జ్ఞాపికను అందచేస్తున్న పిన్నెల్లి సోదరులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. ఇప్పటికే పల్నాడును ప్రత్యేక జిల్లా చేయడమే కాకుండా పిడుగురాళ్ల వద్ద మెడికల్ కాలేజిని నిర్మిస్తున్నట్టు చెప్పారు. పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. పేదలకు టిడిపి వ్యతిరేకమని, రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తే ఆ తీగలపై బట్టలు ఆరేసుకోవడమే అని చంద్రబాబు వ్యాఖ్యానించారని, అయితే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అమలు చేసి చూపించిన తరువాత ఇప్పుడు అన్ని పార్టీలూ అదే బాటలో పయనిస్తున్నాయని అన్నారు. రైతులకు రూ.87,612 కోట్ల రుణమాఫీ మొదటి సంతకంతో చేస్తానన్న చంద్రబాబు దాన్ని విస్మరించడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేయలేదని, రైతులను అడ్డగోలుగా మోసం చేసిన చంద్రబాబును నమ్మగలమా అని వ్యాఖ్యానించారు. తన బినామీ భూముల బాగా పెరగాలన్న దుర్బుద్ధితో అమరావతిని ఒక రాజధానిగా భ్రమ కల్పించారని, చంద్రబాబు పేదలకు కనీసం ఒక్క సెంటు భూమి కూడా ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. అయితే వైసిపి హయాంలో 31 లక్షల ఇంటి స్థలాలను అక్కచెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇస్తుంటే కోర్టులకు వెళ్లి ఆపేందుకు కేసులు వేశారని, కులాల మధ్య సముతుల్యం దెబ్బతింటోందని, ఏకంగా ఎదురు దాడి చేసిన వ్యక్తి చంద్రబాబు అని, ఇటువంటి వ్యక్తి హయాంలో ఏ పేదవాడికైనా మంచి జరుగుతుందా? అని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి భవిష్యత్‌లో ఎంతో చేస్తానంటే నమ్మగలమా? అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో 99 శాతం వాగ్దానాలు అమలు చేశామని, ప్రతి ఇంటికి వెళ్లి మేనిఫెస్టోను అమలు తీరును వివరించాలని అన్నారు. దిశ యాప్‌ను డౌన్ లోడ్ చేయించి, అక్కచెల్లెమ్మలు ఆపదలో ఉన్నప్పుడు ఫోన్ షేక్ చేసినా, ఎస్ వోఎస్ నొక్కినా 10 నిమిషాల్లో పోలీసులు వచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. తనకు ఏ పార్టీతో పొత్తులేదని, కేవలం ప్రజలతోనేనని తెలిపారు.

ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుట్ర, కుయుక్తులు ప్రజలు నమ్మరని, ప్రజల గుండెల్లో జగన్‌కు సుస్థిర స్థానం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. కరువు, కాటకాలకు నిలయంగా ఉండే పల్నాడు ప్రాంతంలో చంద్రబాబు 15 ఏళ్ల పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. వరికపూడిశెలకు రెండుసార్లు ఉత్తిత్తి శంకుస్థాపనలు చేశారని, ప్రాజెక్ట్ నిర్మాణానికి తొలిగా అటవీ శాఖ అనుమతులు కావాల్సి ఉన్నా అవి లేకుండా శంకుస్థాపన చేసి ప్రజల్ని మోసగించారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 2016లో ఇచ్చిన మాట రపకారం ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర అటవీ శాఖ అనుమతులు, పర్యావరణ అనుమతులు తెచ్చి శంకుస్థాపన చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ మొదటి దశ రూ.340 కోట్లతో 24.9 వేల ఎకరాలకు సాగు నీరు, 34 గ్రామాలకు తాగునీరు అందిస్తుందని, రెండో దశలో రూ3,400 కోట్లతో బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాలతో కలుపుకుని లక్ష ఎకరాలకు సాగు నీరు, అనేక గ్రామాలకు త్రాగునీరు అందిస్తుందని వివరించారు. మారుమూల తండాలు, వెనుకబడిన గ్రామాలు అధికంగా ఉన్న నియోజకవర్గానికి 50 పడకల ఆసుపత్రి సరిపోవటం లేదని, 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేయాలని సిఎంని కోరగా ఆయన అంగీకరించారు. అనేక గ్రామాలకు రహదారుల నిర్మాణానికి అడిగిన నిధులు, పేటసన్నిగండ్ల ఎత్తిపోతల పథకం, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణ సమయం నుండి పిడబ్ల్యూడి కాలనీలో నివాసం ఉంటున్న క్వార్టర్స్ వారికే ఇవ్వాలని కోరగా సిఎం స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పిన్నెల్లి సోదరులు నాగలి, జలయజ్ఞం జ్ఞాపికను బహూకరించారు. కాపు కార్పోరేషన్ నాయకులు వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని సిఎంకు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, అంబటి రాంబాబు, విడదల రజనీ, ఆదిమూలపు సురేష్, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ శివశంకర్, ఐజి పాలరాజ్, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, కల్పలత, ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకరరావు, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, టిజివి కృష్ణారెడ్డి, మండెపూడి పురుషోత్తం పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చిన ప్రజలు

మాచర్లలో సిఎం వైఎస్ జగన్ సభకు భారీగా ప్రజలు తరలివచ్చారు. హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకు బస్సులో వచ్చిన సిఎంకు రోడ్డుకు ఇరువైపులా పెద్దసంఖ్యలో మహిళలు స్వాగతం పలికారు. సభా ప్రాంగణం నిండిపోవడంతో రోడ్డుపైన జనసందోహం కన్పించింది. సభా ప్రాంగణం నుంచి ప్రధాన రహదారి ఇరువైపులా ప్రజలు సిఎం జగన్‌పైపూల వర్షం కురిపించారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ జనసమీకరణ జరిగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలనుచూసి సిఎం అభివాదం చేశారు.

కబడ్డీలో రన్నరప్‌గా 'కృష్ణవేణి' మహిళ కాలేజీ జట్టు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు జిల్లా చోడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ సైన్స్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల మహిళల కబడ్డీ పోటీల్లో తమ కాలేజీ జట్టు ఉత్తమ ప్రతిభ చూపిందని కృష్ణవేణి మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఫైనల్స్ మ్యాచ్‌లో వర్సిటీ జట్టుతో తలపడిన తమ కాలేజీ విద్యార్థినుల జట్టు రన్నరప్‌గా నిలిచిందని, జట్టులో ఉత్తమ ప్రతిభ చూపిన పి.లక్ష్మీ, ఎం.త్రివేణి, ఎం.కావేరి వర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆదిబాబు, డాక్టర్ బి.యోగేశ్వరరావు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం.బాలకోటేశ్వరరావు, మహమ్మద్ పాల్గొన్నారు.

పత్తిలో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి - బెల్లంకొండ : మండలంలోని బోధనంలో సత్యాల పవన్ కళ్యాణ్ ప్రత్తి క్షేత్రంలో బుధవారం పంటకోత ప్రయోగం నిర్వహించారు. 10x10 మీటర్ల విస్తీర్ణంలో తొలి విడతలో 4.98 కిలోల దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య, బెల్లంకొండ రైతుభరోసా కేంద్ర సిబ్బంది వై.శ్యామ్ ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌లో ఆయుర్వేద వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

గుంటూరు బార్ అసోసియేషన్‌లో శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ వారు బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారధి ప్రారంభించారు. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో వైద్యశిబిరానికి వచ్చి వైద్య సహాయం పొందారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జి.రాజగోపాల్, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.కె.సురేష్, కార్యదర్శి వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు దాసరి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యశిబిరం ప్రారంభంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తదితరులు

పశ్చిమ డెల్టా కాల్వలో కలుస్తున్న మురుగు నీరు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని అపార్టుమెంట్ల నుంచి వస్తున్న మురుగు నీరు అంతా కృష్ణా పశ్చిమ డెల్టా కాలువలో కలుస్తుంది. ఆపై అక్కడ నుంచి పంట పొలాల్లోకి చేరుతుంది. మురుగు సమస్య పరిష్కారానికి ఇంతవరకు ఎంటిఎంసి అధికారుల వద్ద పైలెట్ ప్రాజెక్టు డిజైన్ లేకపోవడం మురుగు సమస్య పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అపార్టుమెంట్ల నుంచి వస్తున్న మురుగు నేరుగా బకింగ్ హోమ్ కెనాల్లో కలుస్తుంది. మరికొన్ని ప్రాంతాల్లో ఆయిల్ ఇంజన్ల ద్వారా కాలువలోకి డంపింగ్ చేస్తున్నారు. తాడేపల్లి పట్టణంలో సుమారు ఆరు వేల ప్లాట్ల నుంచి నిత్యం మురుగు నీరు బయటకు వస్తుంది. గతంలో కాలువ గట్ల మీద నివాసం ఉంటున్న పేదల ఇళ్ల మందు వాడే మురుగు నీరు కాలువల్లో కలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని పేదలు ప్రశ్నిస్తున్నారు. ట్యాక్సులు పూర్తిగా వసూలు చేస్తున్న అధికారులు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడంలో విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. సరైన ప్రణాళిక, కార్యాలచరణ లేకపోవడమే ఇందుకు కారణమని పట్టణ ప్రజలు పెదవి విరుస్తున్నారు. తాడేపల్లి పట్టణంలో ఆశ్రమం రోడ్డు, ప్రాతూరు రోడ్డు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్, విఆర్ అపార్ట్‌మెంట్స్, అరవింద హైస్కూల్ సమీపంలో దగ్గర మోటార్లు పెట్టి డ్రైనేజీ నీటిని కృష్ణా పశ్చిమ డెల్లా కాలువతో పాటు ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్ కాలువలోకి పంపుతున్నారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు అనేక సార్లు ఎంటిఎంసి అధికారులకు లేఖలు రాసినా స్పందనలేదని ఆ శాఖ అధికారులు వాపోతున్నారు. తాడేపల్లి మురుగు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో తాడేపల్లిని మురుగు ముంచెత్తనుందని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు: దీనిపై బుధవారం తాడేపల్లిలో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాలరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. మురుగు నీరు కాలువలో కలవకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంటిఎంసి పరిధిలో డ్రెయినేజీ సమస్య ఉందని అంగీకరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. ఎంటిఎంసి కమిషనర్ ఈ ప్రాంతంలో వెంటనే పర్యటించాలని ఆదేశించారు.

IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, GUNTUR
I.A. 138/2022 IN OS 306/2013

Between :
Thanneru Ankamma Rao & others
... Petitioner / Plaintiff
And
Thanneru Appa Rao and others...
... Respondent / Defendant

To,
R-25) Nanduri Annapurana, W/o Sankaram, R/o Etukuru (V), Guntur Rural (M).
R-26) Thanneru Meenamma, W/o Rajani, R/o Lalpuram (V), Guntur Rural (M)
R-27) Lottala Indira, W/o Sambasiva Rao, R/o Etukuru (V), Guntur Rural (M).

పై నెంబరు I.A. 138/22 నందు 16వ ప్రతివాది తరపు LR's పిటీషన్ దాఖలు చేయగా అందలి R-25 to R27 అయిన మీకు నోటీసుల నిమిత్తం ది. 28-11-2023 తేదీకి వాయిదా వేసినారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది : 28-11-2023

పడాల విజయకిరణ్,
ఎన్.శ్రీనివాసరావు,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్స్,
6/12, బ్రాడీపేట, గుంటూరు.
సెల్ : 98495 69156

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 54/2022 ఇన్ ఓ.యస్. 135/2019

బిట్వీన్ :
వినుకొండ వెంకటేశ్వర్లు ... డిహెచ్ఆర్
వర్సెస్
నగడబోయిన కేశవ ... జెడిఆర్

ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూమిని పై కోర్టువారి ఎదుట ది.27-11-2023న ఉదయం 10-30 గం.ల నుండి సాయంత్రం 5-00 గం.ల లోపు బహిరంగ వేలం వేయబడును. వేలంలో పాల్గొన దలచిన వారు హైకోర్టువారి ఎదుట హాజరై పాడుకొనవచ్చును.

షెడ్యూలు

గుంటూరుజిల్లా, నరసరావుపేట ఆర్.డి. వినుకొండ సబ్ డి. వినుకొండ మున్సిపాలిటీ, వినుకొండ సర్వే నెం. 928/2లో య 4-08 సెంట్ల వ్యవసాయ భూమికి హద్దులు.
తూర్పు : సౌదాగర్ మహ్మద్ నబి సాహేబ్ భూమి
దక్షిణం : వినుకొండ యోగయ్య భూమి
పడమర : వినుకొండ పేరయ్య భూమి
ఉత్తరం : పోస పెదరాములు భూమి
ఈ హద్దుల మధ్య గల భూమిలో 1/5వ భాగము
డి.హెచ్.ఆర్. విలువ రూ. 8,56,000/-
కోర్టు అమీన విలువ : రూ.9,00,000-
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేది : 27-11-2023

చాగంటి వీరాంజనేయ చౌదరి,
సయ్యద్ మహ్మద్ ఖాసీమ్,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాదులు,
వినుకొండ.
సెల్ : 98480 21892, 90302 14799

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (WOMEN COURT) : AT KHAMMAM
MVOP NO 253 /2022

BETWEEN
Renukuntla Lingaiah
...Claim Petitioner
AND
1. Y. Shankar
2.P. Dhanalaxmi
3.The Oriental Insurance co., Ltd., rep. by its Branch Manager, Vijayawada
...Respondents

To
Respondent no.2 :
2.Pati Dhanalaxmi w/o Venkateswarlu, Occu:Owener of tipper bearing No AP20 TB-3816, R/o H.NO 4-22-27/D, 3rd Line Chaitanypuri, Koritepadu, Guntur Distict A.P -522007 is the respondent No.2 herein.

NOTICE

Take notice that the above named claim petitioner filed the above OP against you and others for grant of compensation and the same is posted to 1-12-2023 for your appearance . You are hereby directed to appear before the Hon'ble Court on 1-12-2023 at 10:30 A.M in person or through an advocate without fail. If you failed the matter will be decided exparte against you

//By order of the court//
THOTAKURI SRINIVASARAO
ADVOCATE, KHAMMAM
CELL -9440144837
8247876506

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం. 74/2023

బిట్వీన్:
వేల్పుల రామాంజనేయులు ...పిటీషనర్
మరియు
కోనంకి వెంకటరత్నం మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

DESCRIPTION OF THE RESPONDENTS:
1) Konanki Venkata Ratnam S/o China Subbaiah, R/o Opp Anjaneya swamy Temple, Main Bazar, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
2) Konanki Siva S/o Venkatrao R/o Yadavula Bazar, Gonemeeda, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
3) Rayanuthala Nageswara Rao, S/o China Balaiah, R/o Naguladinne Bazar, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
4) Gorantla Adeiah S/o Subbaiah, R/o Yadavula Bazar, Gonemeeda, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
5) Panam Mallaiah S/o Jayanjaneyulu, R/o BC Colony, Backside Anjaneya swamy Temple, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
6) Kunchala Srinu S/o Pichaiah, R/o BC Colony, Backside Anjaneya swamy Temple, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
7) Mundru Brahmmam S/o Kittaiah, R/o Beside Veerabhadruduswamy Temple, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
8) Rayanuthala Rosaiah S/o Ankarao, R/o Backside Veerabhadrudu swamy Temple, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
9) Kandula Venkateswarlu S/o Subba Rao, R/o Backside Bazar of Anjaneya swamy Temple, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
10) Meda Srinu S/o Nagaiah, R/o Beside Sivalayam, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
11) Kolluri Sivaiah S/o Anjaneyulu, R/o Gonemeeda, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
12) Kolluri Sambaiah S/o Anjaneyulu, R/o Gonemeeda, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
13) Chavala Naganji S/o Venkateswarlu, R/o Inemella Village, Epuru Mandal, Palnadu District.
14) Nagamaih Swamy Temple Poojari Apparao S/o Not Known, R/o Opposite Nagamaih Swamy Temple, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
15) Addanki Koteswara Rao @ Ijjammagri Koteswara Rao S/o Not Known, R/o Gonemeeda Bazar, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
16) Galam Busi S/o Narasaiah, R/o Beside Brahmmanaidu School, Karampudi Village and Mandal, Palnadu District.
17) Kurra Kondalu S/o Maseiah, R/o Main Center, Loyapalli Village, Veldurthy Mandal, Palnadu District.
18) Velpula Subbaiah S/o Yamaiah, R/o Gangammagudi Bazar, Chowtapapayyapalem Village, Rajupalem Mandal, Palnadu District.
19) Kurra Nallaiah S/o Maseiah, R/o Yadavula Bazar, Uppalapadu Village, Veldurthy Mandal, Palnadu District.
20) Gampasani Nageswara Rao S/o Ramaiah, R/o Near Brahmmamgari Temple, Uppalapadu Village, Rajupalem Mandal, Palnadu District.
21) Sulaga Venkateswara Rao S/o Venkateswara Rao, R/oNear Paramtalamma talli Temple, Uppalapadu Village, Rajupalem Mandal, Palnadu District.
22) Narisetti Devaraju S/o Rayanna, R/o Opposite Old Church, Turakapalem Village, Nekarikallu Mandal, Palnadu District.
23) Narisetti Seviriraju S/o Rayanna, R/o Opposite Old Church, Turakapalem Village, Nekarikallu Mandal, Palnadu District.
24) Mallavarapu Thamasaiah S/o Rayanna, R/o Beside Boddurai, Ravipadu Village, Narasaraopet Mandal, Palnadu District.
25) Narisetty Lurduraju S/o Anthiah, R/o Opposite Church, Kammavari palem Village @ Chinnapalem, Nekarikallu Mandal, Palnadu District.
26) Narisetty Jayanna S/o Swstenia, R/o Beside Water Plant, Santhi nagar Village, Nekarikallu Mandal, Palnadu District.
27) Shaik Saidulu S/o Nannesaheb, R/o Beside YSR Statue, Dechavaram Village, Nekarikallu Mandal, Palnadu District.
28) Chatti Subbarao S/o Rosaiah, R/o Yadavula Bazar, Kandlakunta Village, Nekarikallu Mandal, Palnadu District.
29) Kommanaboina Venkatrao S/o Apparao, R/o Main Center, Maidavolu Village, Yadlapadu Mandal, Palnadu District.
30) Nindajarla Krishna Wife of Chinna Venkateswarlu, R/o Opp. Anjaneya swamy Temple, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
31) Gorantla Srinu S/o Anjaneyulu, R/o Beside Anjaneyaswamy Temple, BC Colony, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
32) Chinnaboina Nagaraju S/o Sambaiah, R/o Backside of Anjaneya swamy Temple, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.
33) Madala Vasu S/o Pandu, R/o Opp Water Tank, Rupenaguntla Village, Nekarikallu Mandal, Palnadu District.

పై నెంబర్ ఇన్‌సాల్వేన్సీ పిటీషన్‌లో రెస్పాండెంటుల కు పిటీషనర్ ఇవ్వవలసిన బాకీలు చెల్లించలేని పరిస్థితులలో ఉండి సదరు పిటీషనర్ ను తనను ఇన్సాల్వేన్సీ ధృవీకంరించమని పిటీషన్ దాఖలు చేసినందున సదరు ఇన్సాల్వేన్సీ పిటీషనులో చూపబడిన రెస్పాండెంటులు గాక ఇంక పిటీషనర్ ఎవరికైన ఇతరులకు బాకీలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.04-12-2023న హాజరై ఉదయం 10-30 గం॥ని॥ ప్రత్యక్షంగా కానీ వారి న్యాయవాది ద్వారా కానీ హాజరై వారికీ గల ఆక్షేపణ తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమందు తీర్పు చెప్పబడును.

(కోర్టువారి ఉత్తర్వులతో)

అనంతు వి.వి.బ్రహ్మానందం, పిటీషనర్ తరఫు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడుజిల్లా. సెల్ : 9985222641

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ 257/2023 ఇన్ ఓ.యస్. 497/2015

బిట్వీన్:
బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెంచుపేట, రిప్రజెంటెండ్ బై యిట్స్ బ్యాంక్ మేనేజర్, తెనాలి ...పిటీషనర్/వాది
ఎదిరి
వున్నవ మోహనరావు వగైరాలు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
ఆర్2: శ్రీ హరిహర కోల్డ్ స్టోరేజ్, పెదకూరపాడు, రిప్రజెంటెండ్ బై యిట్స్ ప్రొప్రయిటర్, చందు దశరథరామయ్య, తండ్రి.వెంకటాద్రి
ఆర్3: చందు దశరథరామయ్య, తండ్రి.వెంకటాద్రి
ఆర్4: చందు సరస్వతి భర్త. దశరథరామయ్య,
ఆర్5: చందు కుమారస్వామి తండ్రి.దశరథరామయ్య,
R2 to R5 R/o. డోర్ నెం.5-198, బుర్రిపాలెం గ్రామము, తెనాలి మండలము, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో సదరు బ్యాంక్ వారు Final Decree కొరకు పిటీషను దాఖలు చేయగా పై రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము ది. 1-12-2023వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీకోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:1-12-2023

డి.శివ కోటేశ్వర రావు,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం.**9440631520.**

CHANGE OF NAME

I, **CHIMALAMARRI PANAKALA REDDY** (New Name), S/o.CHIMALAMARRI NARASIMHA REDDY, previously called **CHEMALAMARRI PANAKALA REDDY** (Old Name), resident of D.No.4-90, Near Panchayat Building, Ganapavaram, GUNTUR-522412. I Have changed my name as **CHIMALAMARRI PANAKALA REDDY** (New Name). Here After my Name is Known as **CHIMALAMARRI PANAKALA REDDY.**

IN THE HONORABLE COURT OF THE MACT CUM IV ADDITIONAL DISTRICT SC&ST SRIKAKULAM
M.V.O.P 100/2023

Between:
Mylapalli Satyam --Petitioner
And:
Shaik Abdullah@Mukku and 2 others
--Respondents

To,
R-2. Pilli Naga Munendra Rao S/o Yedukondalu, aged 35 years, Hindu, owner of the lorry AP07 TA 9799, Door No.15-7-33, Panasathota, 4th line, Narasarasopeta, Guntur District, Andhra Pradesh. Pin522 601

Please take notice that the above M.V.O.P., stands posted to **23-11-2023** for notice to the 2nd respondent. You should appear in person or through an advocate **at 10-30 AM** on the above said date in the above court. If you not appear on the said date the above matter will be decided exparte.

YENNI SURYA RAO,
ADVOCATE,
SRIKAKULAM.

ప్రకటన
మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 588/2019

బిట్వీన్ :
చల్లా నరసింహారావు ... వాది
మరియు
గోపు భవాని ప్రసాద్ (డైడ్) అండ్ ఇతరులు
.... ప్రతివాదులు

టు :
2) గోపు మధులత భర్త : లేటు భవాని ప్రసాద్, మిందువు, వయస్సు 43 సం॥లు, గృహిణి, ప్లాట్ నెం. 208, గోపినందా రెసిడెన్సీ, సాలిపేట, పెనమలూరు రోడ్డు, పోరంకి తర్వాత, విజయవాడ, కృష్ణాజిల్లా.
3) గోపు చిన్మయా కృష్ణా భాగ్యశ్రీ తండ్రి లేటు భవాని ప్రసాద్, హిందువు, వయస్సు 15 సం॥లు, విద్యార్థినీ, మైనరు, రి॥బై॥ తల్లి : గోపు మధులత, ప్లాట్ నెం. 208, గోపినందా రెసిడెన్సీ, సాలిపేట, పెనమలూరు రోడ్డు, పోరంకి తర్వాత, విజయవాడ, కృష్ణాజిల్లా.
4) గోపు భాగ్యలక్ష్మి, భర్త : రాంబాబు, హిందువు, వయస్సు 60 సం॥లు, గృహిణి, ఇంటి నెం. యం.పి./91/166/2ఎఫ్, జెండాచెట్టు రోడ్డు, 441/19, బరంపేట, నర్సరావుపేట పట్టణం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీకు కోర్టువారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా దాట వేస్తున్నందున పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుమని శ్రీ కోర్టువారు ఆర్డరు వేసియున్నందున, మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 23-11-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట వ్యక్తిగతంగా గానీ, లేదా వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినదిగా, లేని యెడల మీ పై పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి

వాయిదాతేది : 23-11-2023

సత్తెనపల్లి.
తేది : 15-11-2023

ఇట్లు
కొల్లా వెంకటేశ్వరరావు,
వాది తరఫు న్యాయవాది,
సత్తెనపల్లి. సెల్ :9885541166

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా జిల్లా
గురువారం
16 నవంబర్ 2023

ప్రదర్శనలో పాల్గొన్న విశాఖ ఉక్కు పరిరక్షణ

విజయవాడలోని పలు డివిజన్ల నుంచి పాల్గొన్న కార్యకర్తలు

ప్రజాప్రణాళిక ప్రతులు చూపిస్తున్న నాయకులు, కార్యకర్తలు

కవాతు నిర్వహిస్తున్న రెడ్ వాలంటీర్లు

ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు

కోలాటం నిర్వహిస్తున్న బాలలు

ప్రాంగణం వద్ద ప్రజాశక్తి బుక్ హౌస్ స్టాల్

ప్రవాహంలా...మహా ప్రదర్శన

- మూడు కిలోమీటర్లు సాగిన రెడ్ డ్రెస్ కవాతు
- విశేషంగా ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు
- అడుగడుగునా పూల వర్షం
- కిక్కిరిసిన బహిరంగ సభా ప్రాంగణం
- ఆలోచింప చేసిన అగ్ర నేతల ప్రసంగాలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, విజయవాడ, అర్బన్, వన్‌టౌన్

విజయవాడ నగరంలో ఎర్రసైన్యం ఉధృత ప్రవాహంలా సాగింది. సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో బుధవారం జరిగిన సిపిఎం ప్రజారక్షణ భేరి మహా ప్రదర్శన, బహిరంగ సభలకు రాష్ట్రం నలుమూలల నుండి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున కదలివచ్చాయి. దీంతో బిఆర్‌టిఎస్ రోడ్డు మధురానగర్ జంక్షన్ నుంచి ఫుడ్ కోర్టు జంక్షన్ వరకు వేలాది మందితో కిటకిటలాడింది. ఫుడ్ జంక్షన్ వద్ద నుండి ఎంబి స్టేడియం వరకు వేలాది మందితో మహా ప్రదర్శన సాగింది. రెడ్ డ్రస్ వాలంటీర్లు, సిపిఎం శ్రేణులు, అభిమానులు, అభ్యుదయవాదులు ఎంతో క్రమశిక్షణగా కదం తొక్కుతూ సుమారు మూడు కిలోమీటర్ల మేర సాగిన ఈ ప్రదర్శన నగర వాసులను విశేషంగా ఆకట్టుకుంది. కళాకారుల సాంస్కృతిక కళారూపాలు చూపరులను కట్టిపడేశాయి. ముందు భాగాన డిజే మైక్, ప్రదర్శన మధ్యలో వాహనంపై నుండి ప్రజలకు అభివాదం చేస్తూ సిపిఎం అగ్రనేతలు సీతారామ్ ఏచూరి, బివి రాఘవులు, వి శ్రీనివాసరావు, ఎంఎ గఫూర్, పి మధు, సిహెచ్ బాబూరావు సాగారు. ముందు భాగాన రాష్ట్ర అగ్రనేతలు వై వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, బి.తులసీదాస్, కిల్లో పురేంద్ర, మంతెన సీతారామ్, కె.సుబ్బరావమ్మ, డి రమాదేవితోపాటు కె.ధనలక్ష్మి, వై స్వరూపరాణి, ఎవి నాగేశ్వరరావు, కె.శ్రీదేవి తదితరులు భారీ బ్యానర్‌తో మహాప్రదర్శనలో నడిచారు. ఖాకీ ప్యాంట్, రెడ్ షర్ట్, తలపై టోపీతో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ఆకట్టుకున్నారు. వేలాది మంది రెడ్ డ్రెస్ వాలంటీర్ల కవాతు, మధ్య మధ్యలో సాంస్కృతిక బృందాల నృత్యాలు హైలెట్‌గా నిలిచాయి. ఎంతో క్రమశిక్షణగా సాగిన ఈ మహాప్రదర్శన ఎర్రదండు కదిలినట్లు, రెడార్మీ ఉరికినట్లు సాగిందని ర్యాలీ ఆసాంతం వీక్షించిన ప్రజలతోపాటు పోలీసులు సైతం వ్యాఖ్యానించడం కనిపించింది. ప్రతి ఒక్కరూ ఎర్ర జెండాతో నడిచారు. బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుట్ జంక్షన్ నుంచి భగత్‌సింగ్ రోడ్, ముత్యాలంపాడు, బుడమేరు వంతెన, అల్లూరి సీతారామరాజు విగ్రహం, సింగ్‌నగర్ ఫ్లైఓవర్, డాబాకొట్లు సెంటర్ మీదుగా ఎంబి స్టేడియానికి మహా ప్రదర్శన చేరడానికి గంటన్నరకు పైగా సమయం పట్టింది. ఎంతో క్రమశిక్షణగా సాగిన ఈ కవాతు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారుల దగ్గర నుంచి వృద్ధుల వరకు మహా ప్రదర్శనలో పాల్గొన్నారు. జిల్లాల వారీగా తమ తమ బ్యానర్లు చేబూనారు. ఫుడ్ జంక్షన్ సెంటర్‌లో ప్రదర్శన ప్రారంభ సూచికగా పార్టీ అగ్రనాయకులు బివి రాఘవులు, శ్రీనివాసరావు, గఫూర్, మధు, బాబూరావు ఎర్రబెలూన్లు గాలిలోకి వదిలారు. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు, ముఠా, ఆటో, భవన నిర్మాణ, హమాలీ, షాపు ఎంప్లాయీస్, మున్సిపల్ కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, ఎల్ఐసి ఉద్యోగులు, న్యాయవాదులతోపాటు ఇంకా రంగాలకు చెందిన వందలాది మంది మహా ప్రదర్శనకు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఆయా సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. సభలో పార్టీ అగ్రనేతలు చేసిన ప్రసంగాలు ఆలోపించ చేశాయి. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీల అవకాశవాద రాజకీయాలు, మతోన్మాద ప్రమాదం, ప్రజలు ఇబ్బందులు, ప్రత్యామ్నాయ విధానాలపై నేతలు చేసిన ప్రసంగాలను ప్రజలు శ్రద్ధగా విన్నారు.

ప్రదర్శనకు సిపిఐ సంఘీభావం

మహా ప్రదర్శనలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిని బుడమేరు వంతెన వద్ద సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శిలు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న సిపిఐ నాయకులు

ప్రదర్శనలో పాల్గొన్న డివి కృష్ణ, ఇతర నాయకులు

సాంస్కృతిక, నాటిక ప్రదర్శనలు

సాంస్కృతిక బృందాల నృత్యాల్లో పాల్గొన్న శ్రీనివాసరావు

ప్రదర్శనలో గుంటూరు నగర కమిటీ

ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

కళాకారుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కోలాటం, థింసా, కొమ్ము కోయలు, గురవయ్యల నృత్యం, డప్పు దరువులు, తప్పెటగుళ్ళు నృత్యాలు ప్రదర్శించారు. అల్లూరీ సీతారామరాజు జిల్లా చింతూరు మండల నుంచి విచ్చేసిన 30 మంది కొమ్ము కోయలు నృత్య ప్రదర్శన చేశారు. విశాఖజిల్లా మల్కాపురం ప్రాంతానికి చెందిన కోలాట మహిళా దళం, డ్రమ్స్ వాయిద్యాల ప్రదర్శన, అనకాపల్లికి చెందిన 40 మంది కోలాట మహిళాదళం, కృష్ణాజిల్లా గన్నవరం మండలం నుండి 10 మంది డప్పుల దళం, తాడిగడపకు చెందిన 17 మంది పిల్లల కోలాటం, మైలవరం మండలం గణపవరంనకు 15 మంది కొమ్ము బూరలు, విజయవాడ సింగ్‌నగర్ 63వ డివిజన్ రాజీవ్‌నగర్ కోలాట దళం, శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన 16 మంది తప్పెట గుళ్ల దళాలు చేసిన ప్రదర్శనలు, విన్యాసాలు కనువిందు చేశాయి.

దారిపొడవునా పూలవర్షం

మహా ప్రదర్శనలో నేతలపై మధ్యతరగతి ఉద్యోగుల ఐక్యవేదిక, పిఎన్ బస్‌స్టేషన్‌లోని సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు), గవర్నమెంట్ ప్రెస్ ఏరియా ముత్యాలంపాడు సిపిఎం శాఖా సభ్యులు పెద్దఎత్తున స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. అలాగే ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) విజయవాడ యూనిట్ నాయకత్వం బుడమేరు వంతెన సెంటర్‌లో ఘనంగా స్వాగతం పలికి పూలు చల్లారు. మహా ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ సిపిఐ నగర సమితి కార్యదర్శి జి కోటేశ్వరరావు నేతృత్వంలో అల్లూరి సీతారామరాజు వంతెన సెంటర్‌లో స్వాగతం పలికి పూలు చల్లారు.

విస్తృతంగా ప్రజాప్రణాళిక అమ్మకాలు

ప్రజాశక్తి ప్రతులు పంపిణీ

అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజారక్షణ బేరి సభ సందర్భంగా సిపిఎం ప్రచురించిన 'ప్రజాప్రణాళిక' ప్రత్యేక సంచికకు విశేష ఆదరణ లభించింది. ఈసంచికను సభా వేదికపై పార్టీ అగ్రనాయకులు సీతారాం ఏచూరి, బివి రాఘవులు ఆవిష్కరించారు. ప్రదర్శన, సభల్లో ఈ ప్రత్యేక సంచికను ప్రజాశక్తి సిబ్బంది విక్రయించారు. అలాగే మహా ప్రదర్శన, బహిరంగ సభ తాజా విశేషాలతో మధ్యాహ్నం సభ జరుగుతున్న సమయంలోనే అత్యంత వేగంగా తీసుకువచ్చిన ప్రజాశక్తి ప్రతులను విక్రయించారు. మరికొన్ని పంపిణీ చేశారు.

సిహెచ్ బాబూరావు

దోనేపూడి కాశీనాథ్

ప్రదర్శనలో పాల్గొన్న కార్యకర్తలు

కోలాటం నిర్వహిస్తున్న మహిళలు

సాంస్కృతిక బృందాల నృత్యాలు

బిజెపి విధానాలు ఖండిస్తూ ప్లకార్డుల ప్రదర్శన

సిపిఎం గొడుగులతో ఆకట్టుకున్న కార్యకర్తలు

ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ వద్ద పూలవర్షం కురిపిస్తున్న దృశ్యం

బిర్సా ముండాకు ఘన నివాళి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్వాతంత్ర్య సమర యోధుడు, అడవి జాతి ప్రజల కోసం పోరాటం చేసిన విప్లవ మూర్తి బిర్సా ముండా అని ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ అన్నారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్‌లో గల మెడికల్ హాలులో బిర్సా ముండా జయంతిని మంగళవారం నిర్వహించారు. శ్రీనునాయక్ మాట్లాడుతూ గిరిజనులకు జరుగుతున్న అన్యాయలపై బిర్సాముండా సుమారు 25 ఏళ్ల వయసులోనే పోరాడారని చెప్పారు. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.నాగేశ్వరరావు, కె.మంత్రునాయక్, పి.శ్రీనివాసరావు, డి.డేవిడ్ పాల్గొన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణకు నివాళులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సూపర్ స్టార్‌కృష్ణ ప్రథమ వర్ధంతిని స్థానిక భువనచంద్ర టౌన్‌హాల్‌లో బుధవారం నిర్వహించారు. టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్‌బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎమ్‌డి.ఫారూఖ్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి హాజరవగా కపలవాయి విజయకుమార్, లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి మాజీ వైస్ చైర్మన్ కపలవాయి శివప్రసాద్ పాల్గొన్నారు. చిత్ర పరిశ్రమకు సూపర్‌స్టార్ చేసిన సేవలను కొనియాడారు. ఫారూఖ్ బాబు మాట్లాడుతూ నరసరావుపేటలో కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కాసు కృష్ణారెడ్డిని కోరారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కోటయ్య మేస్త్రీ, పి.వెంకటరావు, ఎస్.కె.సలాం,బి.కొండలరావు, దేశిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

సహకార సంఘాల్లో అభివృద్ధి కార్యక్రమాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సహకార వ్యవస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని నర్సరావుపేట డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి షేక్ రెహంతుల్లా అన్నారు. 70వ సహకార వారోత్సవాల్లో భాగంగా సత్తెనపల్లి జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వద్ద బుధవారం సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి చీఫ్ మేనేజర్ ఎంఎస్ కోటిరెడ్డి అధ్యక్షత వహించగా రెహంతుల్లా మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్‌లు, పెట్రోల్ బంక్‌లు, జనఔషదీ షాపులు, మల్టీ పర్పస్ గోడౌన్స్, కామన్ సర్వీస్ సెంటర్స్, వాటర్ ప్లాంట్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గ్యాస్ గోడౌన్స్ మొదలైన ఆర్థిక పరపతి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. సత్తెనపల్లి అసిస్టెంట్ రిజిస్ట్రార్ సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ టి.రజనీ సహకార సూత్రాలను వివరించి సహకార ప్రతిజ్ఞ చేయించారు. భద్రయ్య, ఎ.సాయిబాబు, పి.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కె.కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, పరిమళ, ఎంవి నరసయ్య పాల్గొన్నారు.

గదులను ఖాళీ చేయాలని పెన్షనర్ల ధర్నా

పట్టణంలో ప్రదర్శన - మద్దతు తెలిపిన పలు రాజకీయ పార్టీలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ఐక్యంగా ఉద్యమిస్తే ఏ సమస్య అయినా పరిష్కారమవుతుందని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య అన్నారు. తమ కార్యాలయాన్ని అద్దెకు తీసుకున్న వ్యక్తి ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం ఎదుట పెన్షనర్లు బుధవారం ధర్నా చేపట్టారు. ధర్నాకు అసోసియేషన్ నాయకులు లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా వీరికి వివిధ పార్టీల వారు మద్దతు తెలిపారు. గద్దె చలమయ్య మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతంగా జీవించాల్సిన వారు తమ కార్యాలయ భవనాన్ని ఒకరి కంబంధ హస్తాల నుండి కాపాడుకోవడం కోసం ధర్నా చేయాల్సి రావడం బాధాకరమన్నారు. పట్టణ నడిబొడ్డున నిర్మించిన పెన్షనర్ల భవనంలోని పై అంతస్తులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని కింది గదులను పట్టణానికి చెందిన జవ్వాజి సీతారామయ్యకు నెలకు రూ.500 అద్దెతో 12 ఏళ్లపాటు 2006లో లీజుకు ఇచ్చారని, సీతారామ్మయ్య ఆ గదుల్లో పాయనీర్ ఆటో మొబైల్ పేరుతో వ్యాపారం చేస్తున్నారని చెప్పారు. అయితే లీజు గడువు ముగిసినా గదులను ఖాళీ చేయకుండా పెన్షనర్లను ఇబ్బంది పెడుతున్నారని, పెన్షనర్లంటే లెక్కలేనితనమే అతని తీరులో కనిపిఓస్తోందని మండిపడ్డారు. ఈ పోరాటం విజయం సాధించాలంటే కొన్నింటిని అధిగమించాల్సి ఉంటుందని, వ్యక్తి ప్రయోగనం కంటే వ్యవస్థ ప్రయోజనం ముఖ్యమని, అందుకే మొహమాటాలకు తావులేకుండా ఉద్యమించాలని చెప్పారు. పెన్షనర్లకు తమ పూర్తి మద్దతు ఉంటుఆదన్నారు. వైసిపి నాయకులు పక్కాల సూరిబాబు మాట్లాడుతూ సమస్యను తెలుసుకునేందుకు మంత్రి అంబటి రాంబాబు పంపించారని, ఈ అంశంలో న్యాయపరమైన ఇబ్బందుల్లేకుంటే పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. అసోసియేషన్ తరుపున వినతి పత్రాన్ని తనకు ఇస్తే కలెక్టర్ ద్వారా పరిష్కారం అవుతుందని చెప్పారు. అనంతరం పెన్షనర్లు పట్టణంలో ప్రదర్శన చేశారు. సిపిఐ నాయకులు ఎన్.వేణుగోపాల్, యిర్మీయా, జైభీం భారత్ పార్టీ నాయకులు విజయ్‌కుమార్, జనసేన నాయకులు సాంబశివరావు, అసోసియేషన్ నాయకులు భూషణం, రాఘవయ్య, రామారావు, రంగారెడ్డి, పురుషోత్తం, నరసింహారెడ్డి, మురహరిరావు, మీరాకుమారి పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య

నాలుగున్నరేళ్ల తర్వాత గుర్తొచ్చిందా? : టిడిపి

విలేకర్లతో మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి వరికపూడిశెల ప్రాజెక్టు గుర్తొచ్చిందని, ఎన్నికల్లో లబ్ధికోసమే తాజా శంకుస్థాపన అని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు విమర్శించారు. నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గతంలో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఇదే ప్రాజెక్టుని శంకుస్థాపన చేసి వదిలేయగా టిడిపి ప్రభుత్వం రూ.340 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. అయితే ఇందులో ఒక్క రూపాయి కూడా అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం ఖర్చు చేయలేదని అన్నారు. టిడిపి నరసరావుపేట నియోలజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పంటలు నిలువునా ఎండిపోతున్నా నష్ట పరిహారం ఏమీ ప్రకటించలేదన్నారు. జిల్లాకు చెందిన జలవనరుల శాఖ మంత్రి ఉండి కూడా ప్రయోజనం లేదని, నష్టపోయిన రైతులను కనీసం పరామర్శించలేదని విమర్శించారు. రైతుల పట్ల ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని, ఆరుతడి పంటలకు నీరు ఇవ్వడంతోపాటు రైతులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మళ్లీ మళ్లీ శంకుస్థాపనలు, వాయిదాల మీద వాయిదాలతో మభ్యపెట్టే ప్ర చారాలు తప్ప చేతల్లో చిత్తశుద్ధిలేని వరికపూడిశెల ఎత్తిపోతల శంకుస్థాపనపై మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. జగన్ ఇచ్చిన హామీలెన్ని.. కట్టిన ప్రాజెక్టులెన్నో చెప్పాలని ప్రశ్నించారు. పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తండ్రి తలపెట్టిన జలయజ్ఞాన్ని పూర్తి చేస్తానని హామీనిచ్చిన జగన్ సాగునీటి ప్రాజెక్టులను అటకెక్కించారని, నాలుగున్నరేళ్లలో రెండు ప్రాజెక్టులే పూర్తి చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో టెంకాయ కొడితే అభివృద్ధి అంటారు, ఎన్నికలకు ఆరు నెలలు ముందు శంకుస్థాపనలు చేస్తే మోసం అంటారని విమర్శించారు. టిడిపి పాలనలో సాగునీటి రంగంపై ఏటా రూ.13,600 కోట్లు ఖర్చు చేస్తే, జగన్ వచ్చాక దాన్ని రూ.6,411 కోట్లకు తెగ్గోశారన్నారు.

కరువుపై కాంగ్రెస్ వినతి

ప్రజాశక్తి - యడ్లపాడు

అనేక జిల్లాలు కరువు కోరల్లో చిక్కుకుని రైతులు, కూలీలు అల్లాడుతున్నా కారువు తీవ్రతను అంచనా వేదయంలో అధికారులు నిర్లిప్తంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. యడ్లపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు తహశీల్ధాకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చినవారిలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ, మండల నాయకులు ఎస్.మల్లికార్జునరావు, పి.రాఘవ రాజు, హనుమయ్య, ఎం.భాస్కరరావు, బాజీ పాల్గొన్నారు.

బడి రుణం తీర్చుకుంటా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రెంటచింతల : తాను చదువుకున్న రెంటచింతల సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల రుణం తీర్చుకుంటానని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు అన్నారు. బుధవారం మాచర్లలో నిర్వహించే సీఎం జగన్ సభకు వెళుతూ రెంటచింతల మాజీ ఉపసర్పంచి ఏరువ ప్రమీలభాస్కర్‌రెడ్డి గృహంలో విలేకర్లతో మాట్లాడారు. 1949లో ప్రారంభించిన పాఠశాల 75 వసంతంలోకి అడుగిడిన సందర్భాన్ని గుర్తు చేయగా ఎమ్మెల్యే పై విధంగా స్పందించారు. ఈ పాఠశాలలో చదివిన వారిలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మధ్యప్రదేశ్ రిటైర్డ్ డిజిపి బండి మరియ కుమార్, గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఉన్నారు.

వర్సిటీ కబడ్డీ జట్టుకు 'ధనలక్ష్మి' విద్యార్థిని

ప్రజాశక్తి-ఈపూరు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కబడ్డీ జట్టుకు మండలంలోని ఎ.ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థిని కిన్నెర శాంతకుమారి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకట్రావు బుధవారం తెలిపారు. చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల్లో శాంతకుమారి ప్రతిభ చూపడం ద్వారా వర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ నుండి తమిళనాడు రాష్ట్రంలోని అలగప్పా విశ్వవిద్యాలయంలో జరిగే కబడ్డీ పోటీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు శాంతకుమారి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ ఎం.రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.సురేష్ కుమార్, ఎం.దాసు అభినందించారు.

యుటిఎఫ్ ఈపూరు మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఈపూరు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యుటిఎఫ్ పని చేస్తుందని జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అన్నారు. యుటిఎఫ్ ఈపూరు మండల శాఖ నూతన కమిటీ ఎన్నికను యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం వినుకొండలో బుధవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో యుటిఎఫ్ అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమని, సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంలో యుటిఎఫ్ ముందుంటుందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న నగదు బకాయిలను చెల్లించాలని, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఎన్నికలో యుటిఎఫ్ ఈపూరు మండల గౌరవ అధ్యక్షులుగా టీవీ సత్యనారాయణ, అధ్యక్షులుగా ఎ.వీరాంజనేయులు సహాధ్యక్షులుగా ఎం.డేవిడ్, మహిళా సహాధ్యక్షులుగా డి.గీత సునంద,ప్రధాన కార్యదర్శిగా వి నాగేశ్వరరావు, కోశాధికారిగా పి జ్యోతిష్ కుమార్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా పిఎ జిలాని, డిఎస్ ప్రసాద్, పి.రమేష్‌బాబు, పి.వెంకట్రావు, కె.శ్రీనివాసమూర్తి ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా పి.ప్రేమ్‌కుమార్, ఎం.రవిబాబు, ఆర్.అజయ్ కుమార్ వ్యవహరించారు.

జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెదకూరపాడు

యుటిఎఫ్ పల్నాడు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని గారపాడు, పెదకూరపాడు జెడ్‌పి పాఠశాలలో బుధవారం ప్రచారం చేశారు. గురజాల మండలం చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఈ నెల 26న నిర్వహించే మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుల హాసమ్, నాయకులు సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, ఈశ్వరనాథ్, బి.శివశంకర్రావు, ఎస్.సాంబశివరావు పాల్గొన్నారు.

బొబ్బర తెగులు నివారణపై అవగాహన

ప్రజాశకి-మేడికొండూరు

మండలంలోని పలు గ్రామాలలో మిర్చి పంట పొలాలను గుంటూరుకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జి. కిషోర్ బాబు, కో ఆర్డినేటర్, డాక్టర్ ఎం నగేష్, బుధవారం పరిశీలించారు. మేడికొండూరులో రైతులకు వైరస్ సోకితే నివారణా చర్యలపై అవగాహన కల్పించారు. బొబ్బర వైరస్ తెగులు తెల్లదోమ ద్వారా వ్యాపించి పంటకు నష్టం కలుగుతోంది అని అన్నారు. దీని నివారణకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు వివరించారు. తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి అని అన్నారు.ఎకరానికి 40-50 పసుపు రంగు జిగురు అట్టలు, పంటకు అడుగు ఎత్తులో ఉండేలాఏరాటు చేస్తే తెల్లదోమలు అట్టలకు అంటుకుని చనిపోతాయని తెలిపారు. మిరప పంట చుట్టూ జొన్న పంటను నాలుగు వరసలు విత్తు కోవాలి అని తెలిపారు. ఇందువల్ల ప్రక్క పొలాల నుండి తెల్ల దోమలను రాకుండా ఆపవచ్చు అని అన్నారు.

పురుగుమందులు అధికంగా వాడితే పంటకు నష్టం

ప్రజాశక్తి - దుగ్గిరాల

పైరు బాగున్నప్పుడు ముందస్తు చర్యగా విస్తృతంగా పురుగు మందులు వాడితే పర్యావరణం దెబ్బతింటుందని, పురుగు మందులు అధికంగా వాడటం వల్ల మిత్ర పురుగులు నశిస్తాయని బాపట్ల వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు రైతులకు తెలిపారు. మండలంలోని పెనుమూలి కంఠం రాజు కొండూరు గ్రామ పరిధిలోని వరి పొలాలను బుధవారం పరిశీలించారు. వరి పంటకు పొటాషియం ఎక్కువగా వాడినట్లయితే గింజ నాణ్యత బరువు పెరుగుతుందని చేను త్వరగా పడిపోకుండా దృఢంగా ఉంటుందన్నారు. కంఠంరాజు కొండూరు గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త సాంబశివరావు, ఆత్మ డిపిడి రామాంజనేయులు, ఏడిఏ ఉషారాణి, ఏవో శిరీష, తదితరులు పాల్గొన్నారు.

నేడు తెనాలి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక

అవకాశం దక్కించుకున్న 8 వార్డు కౌన్సిలర్ రాధిక

ప్రజాశక్తి-తెనాలి

మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు ముహూర్తం ఖరారైంది. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఎన్నికల అధికారిగా గురువారం చైర్‌పర్సన్ ఎన్నిక జరుగనుంది. కౌన్సిల్‌లో అధికార పార్టీకి పూర్తి ఆధిక్యం ఉన్న నేపథ్యంలో, ముందుగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రకటించిన విధంగా బిసి సామాజిక తరగతికి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రాధిక చైర్‌పర్సన్‌గా ఎన్నికకావటం లాంఛనమే. కౌన్సిల్ హాల్లో ఉదయం 11 గంటలకు జరిగే కౌన్సిల్ సమావేశంలో రాధికను చైర్‌పర్సన్‌గా ఎన్నుకోనున్నారు. ఐదేళ్ళ కాలపరమితికి గాను మొదటి రెండున్నర సంవత్సరాలు ముస్లిం సామాజిక తరగతికి అధికార పార్టీ అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో సయ్యద్ ఖలేదా నశీం రెండున్నరేళ్ళ పదవీకాలాన్ని పూర్తి చేసుకుని, ఆ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తిరిగి ఎన్నిక జరిగేంతవరకూ ఇన్‌చార్జి చైర్‌పర్సన్‌గా మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల కమిషన్ చైర్‌పర్సన్ ఎన్నికకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపధ్యంలో ముందస్తు ప్రణాళికలో భాగంగా బిసి సామాజిక వర్గానికి చెందిన తాడిబోయిన రాధికకు చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే అవకాశం కల్పించారు. రాధిక కౌన్సిలర్‌గా రెండో దఫా కౌన్సిల్‌లో ఉన్నారు. ఆమె భర్త తాడిబోయిన రమేష్ కూడా కాంగ్రెస్ హయంలో ఒకసారి, వైసిపి హయాంలో రెండో సారి కౌన్సిల్‌కు ఎన్నికయ్యారు. టిడిపి హయాంలో కౌన్సిల్ ప్రతిపక్ష నేతగా కూడా సమర్థవంతంగా పనిచేశారు. ఈ నేపథ్యంలో సీనియారిటీ, సామాజిక వర్గాల సమీకరణలో రమేష్ భార్య రాధికకు చైర్‌పర్సన్‌గా అవకాశం దక్కటం పట్ల ఆ సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేస్తోంది. చైర్‌పర్సన్ ఎన్నిక అనంతరం సాయంత్రం మూడుగంటలకు శివాజిచౌక్‌లో భారీ బహిరంగ సభ కూడా నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

అర్జీలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-తాడేపల్లి :ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి శుభమస్తు కల్యాణ మండపంలో జరిగిన మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఇక నుంచి ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో స్పందన కార్యక్రమం ద్వారా ఫిర్యాదు స్వీకరిం చడం జరుగుతుందన్నారు. ఇందుకు జిల్లాలో ప్రజలు ఎక్కడి నుంచి అయినా టోల్ ఫ్రీ నెంబర్ 1902కు కాల్ చేయవచ్చన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిశీలించి సహేతుకంగా ఉన్న వాటిని పరిష్కరిస్తా రన్నారు. మొత్తం 197 అర్జీలు వివిధ సమస్యలపై అందాయని వివరించారు. అందులో 127 అర్జీలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. 70 అర్జీలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎంటిఎంసి కమిషనర్ నిర్మలకుమార్, తాడేపల్లి మండల ప్రత్యేక అధికారి మహ బూబ్ బాష, తహశీల్దార్ ఎం.నాగిరెడ్డి, అదనపు కమిషనర్ హేమమాలిని, డిప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి పాల్గొన్నారు.

పవర్ లిఫ్టర్లకు పతకాలు

ప్రజాశక్తి -మంగళగిరి

13,14 తేదీలలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఇబ్రహీం పట్నం లోని జాకీర్ హుస్సేన్ కళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ అండ్ బెస్ట్ ఫిజిక్ పోటీలలో గుంటూరు జిల్లా మంగళగిరి ఫిట్ జోన్ జిమ్ లో శిక్షణ పొందుతున్న ముగ్గురు పవర్ లిఫ్టర్లు పతకాలు సాధించారని అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ కోచ్ షేక్ సందాని బుధవారం తెలిపారు. ఈ పోటీల్లో విజయవాడ కేబీఎన్ కాలేజీ విద్యార్థి భరత్ కుమార్ 56 కేజీల విభాగంలో స్క్వాడ్ 215 కిలోలు, బెంచి ప్రెస్ 127 కిలోలు,డెడ్ లిఫ్ట్ 250 కిలోలు టోటల్ 562 కిలోలు బరువు ఎత్తి స్వర్ణ పతకం సాధించారని చెప్పారు. విజయవాడ లయోలా కాలేజీ విద్యార్థి జి.శివవీరయ్య 66 కేజీల విభాగంలో స్క్వాడ్ 180 కిలోలు బెంచి ప్రెస్ 82 కిలోలు డెడ్ లిఫ్ట్ 190%న్స్త్ర% టోటల్ 452 కిలోలు బరువు ఎత్తి స్వర్ణ పతకం సాధించాడు, విజయవాడ వెస్టన్ కాలేజీ విద్యార్థి జి.నాగేంద్రబాబు 74 కేజీల విభాగంలో స్క్వాడ్ 195 కిలోలు బెంచ్ ప్రెస్ 72 కిలోలు, డెడ్ లిఫ్ట్ 210 కిలోలు టోటల్ 467 కిలోలు బరువు ఎత్తి రజత పతకం సాధించారు. మెడల్ సాధించిన క్రీడాకారులను నేషనల్ వెయిట్ లిఫ్టర్ కొమ్మాకుల విజయభాస్కరరావు, నేషనల్ పవర్ లిఫ్టర్ బాల్ద ప్రసాద్, సీనియర్ పవర్ లిఫ్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావు , మరియు నగర ప్రముఖులు అభినందించారు .

అభినందన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రమోషన్ పొందిన ఎంపిడిఒకు సన్మానం

ప్రజాశక్తి -దుగ్గిరాల

ఉద్యోగస్తుల విధుల్లో ప్రజాప్రతినిధులు కలుగు చేసుకుంటే సమాజానికి నష్టమని ప్రభుత్వ విధుల్లో లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోమని చెప్పటం నా వ్యక్తిగత అభిప్రాయం అని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. దుగ్గిరాల ఎంపీడీవో గా విధులు నిర్వహించి డిపిఓగా పదోన్నతి పొంది గుంటూరుకు బదిలీ వెళుతున్న కుసుమ శ్రీదేవికి బుధవారం స్థానిక జంపాలవారీ కళ్యాణమండపంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఉద్యోగం చేయటం చాలా కష్టమని ఇంట్లో పని చూసుకొని ప్రభుత్వ విధులు నిర్వహించి తిరిగి ఇంటి పని చూసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సన్మాన గ్రహీత కుసుమ శ్రీదేవి మాట్లాడుతూ తాను సక్రమంగా విధులు నిర్వహించడానికి సహకారం అందించిన ప్రజాప్రతినిధులకు తోటి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు .అనంతరం కుసుమ శ్రీదేవి దంపతులకు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి జడ్పిటిసి మేకతోటి అరుణ, యార్డ్ చైర్మన్ షేక్ బాజీ గ్రామ సర్పంచ్ బాణావత్ కృషి బాయ్ పశువర్ధక శాఖ ఏడిఏ ఆర్ అపర్ణ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు కార్యదర్శులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విజయవాడలో సిపిఐ 30 గంటల దీక్ష

ప్రజాశక్తి - మంగళగిరి : కృష్ణా జలాల పున: పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పద్ధతుల్లో ఉందని, ఈ నేపథ్యంలో గెజిట్ నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో రైతాంగ సెగ తగులుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితులకు తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20, 21 తేదీల్లో విజయవాడలో 30 గంటల నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు బుధవారం మంగళగిరి సిపిఐ పార్టీ కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వై వెంకటేశ్వరరావు, ఏ ప్రభాకర్, తాడేపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి తుడిమెళ్ల వెంకటయ్య, జవ్వాది సాంబశివరావు,బుర్ల శ్రీనివాసరావు, గొహర జానీ, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రాథమిక సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కోఆపరేటివ్ సొసైటీ రిజిస్టర్ పీ నిర్మల అన్నారు. 70వ సహకార సంఘాల వారోత్సవాలను పురస్కరించుకొని కొల్లిపర ప్రాథమిక సహకార సంఘంలో సహకార వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘ అధ్యక్షులు బొంతు శ్రీనివాస్ రెడ్డి సహకార సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘంలో రుణాలు తీసుకున్న రైతులు రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘ సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ శోభన్ బాబు కొల్లిపర జి డి సి సి బ్యాంక్ షేక్ బాజీ బాబా కొల్లిపర సొసైటీ ఆఫీసర్ నాగూర్ బీబీ సొసైటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు మేనేజర సొసైటీ సీఈవో శివనాగిరెడ్డి

తాతిరెడ్డిపాలెంలో బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి - తాడికొండ

రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నది వైసిపి ఉద్దేశమని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. లాం గ్రామంలో బుధవారం మూడు చోట్ల మంచినీటి బోర్లను ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాలు అమలు చేసిందని, రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగిందని నేటికీ 22 లక్షలు పూర్తయ్యాయని వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర రెడ్డి జె సి ఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ చిమట పున్నారావు ఈవో ఆర్ డివెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తాడికొండ

యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం తాడికొండ గ్రామంలోని ఎంపియూపి .(నార్త్) పాఠశాలలో జి వి ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షురాలిగా ఎన్ ప్రమీల, అధ్యక్షురాలిగా జి వి ధనలక్ష్మి ప్రధాన కార్యదర్శ గా జె శ్రీనివాసరావు, సహాధ్యక్షులుగా బి లక్ష్మయ్య, పి ఇంద్రావతి కోశాధికారిగా ఎస్డి నయూమ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షకీలా బేగం కె రంగారావు సిహెచ్ ఆదినారాయణ, ఎం శామ్యూల్, బి శ్రీనివాసరావు,ఏ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండి చిన్నపున్నయ్య కన్నుమూత

పలువురు నివాళి

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్

నల్లమడ రైతు సంఘ నాయకులు నాగులపాడు మాజీ సర్పంచ్ బండి నాగేశ్వరావుకు పితృవియోగం కలిగింది. వారి తండ్రి రాజకీయ నాయకులు బండి చిన్న పున్నయ్య(99) అనారోగ్యంతో బుధవారం ఉదయం తన స్వగహంలో కన్నుమూశారు. పున్నయ్య భౌతిక కాయాన్ని వైసీపీ నాయకులు దయాసాగర్, పార్టీ మండల కన్వీనర్ పత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాసిం పీరా. ఏబి పాలెం పెదనందిపాడు సొసైటీల అధ్యక్షులు దివి నాగయ్య కూరేటి భూషయ్య పెదనందిపాడు సర్పంచ్ దాసరి పద్మారావు పలువురు టిడిపి నాయకులు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. బండి చిన్న పున్నయ్య నాగులపాడు గ్రామ రక్షిత మంచినీటి పథకానికి రూ. 15 లక్షలతో మైక్రో ఫిల్టర్ నిర్మించారు. గతంలో పెదనందిపాడు ఎత్తిపోతల పథకానికి అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా పనిచేశారు.

నిరుపేద కుటుంబానికి సరుకులు వితరణ

ప్రజాశక్తి మంగళగిరి

నియోజవర్గంలోని రేవేంద్రపాడు గ్రామంలోని చిన్న వంతెన రావిచెట్టు కింద నివసిస్తున్న మొసలి అవ్వ, అవిటి మనవరాలు కుటుంబానికి విజయ హెల్త్ కేర్ ట్రస్ట్, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యవసర సరుకులు, మందులు పంపిణీ చేశారు. ఈ కుటుంబాన్ని మహేష్ దత్తత తీసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల అందజేస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు కే స్వాతి, ఏ శివాజీ, టీ కిరణ్, ఎం సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లిలో సంకురు సంజీవరావు మృతికి నారా లోకేష్ పంపిన రూ.10 వేలు ఆర్థిం సాయం బుధవారం భార్య సంధ్యారాణికి ఉండవల్లి గ్రామ కమిటీ అందజేసింది. ఈ కార్యక్రమంలో జ్యోతిబసు, ఎల్.నరేష్. పి.శ్రీనివాసరావు, పి.కృష్ణ, పి.శంకర్‌రెడ్డి, వి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

50 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'స్త్రీ శక్తి' పథకం అమలు చేస్తున్నారని తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి ఆషాబాల అన్నారు. స్త్రీ శక్తి ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి నియోజవర్గ టిడిపి కార్యాలయంలో కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగ్ను మహి నియోజకవర్గ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ,రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ తెలుగు ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక గుజ్జనగుండ్లలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 17న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాది అధికారి కె.రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాకు పెప్సీ కంపెనీ హాజరవుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు ఎస్ఎస్‌సి, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ చదువుకున్న, 18-35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు వారి బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్స్ ధృవపత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ ఇంటర్యూలు జరుగుతాయన్నారు. ఇతర వివరాల కోసం 96520 65235 నంబర్‌లో సంప్రదించాలన్నారు. గుంటూరు జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కబడ్డీలో సెయింట్ ఆన్స్ విద్యార్థినులు ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థినులు కబడ్డీలో క్రీడా పోటీలో ప్రతిభ చూపారు. చేబ్రోలు ఫార్మసీ కాలేజీలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన అంతర్ కళాశాల స్థాయి పోటీలలలో సెయింట్ ఆన్స విద్యార్థినులు నాలుగో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి.పి గెలుపొందిన విద్యార్థినులను, ఫిజికల్ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి, కె.సుస్మితను అభినందించారు. విద్యార్థినులను చదువుతోపాటు, క్రీడల్లోనూ ప్రోత్సహిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు, స్టేషనరీ అందజేత

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు స్టేషనరీ, దుప్పట్లు అందచేస్తున్న చలపతి విద్యార్థులు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన ఐటీ హబ్ అసోసియేషన్ విద్యార్థులు బుధవారం మంగళగిరిలోని పిజిఎం చిల్డ్రన్స్ హోమ్‌లో అనాధ పిల్లలకు దుప్పట్లు, స్టేషనరీ వస్తువులు అందచేశారు. తమ కళాశాల విద్యార్థులు సామాజిక సేవలో భాగంగా 25 మంది అనాధ పిల్లలకు కావాల్సిన వస్తువులు అందచేసినట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటి హబ్ విభాగాధిపతి జె.భార్గవ్, ఐటి హబ్ అసోసియేషన్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల విరాళాలు ముదావహం

జిజిహెచ్ సూపరిటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కోసం స్వచ్ఛంద సేవ సంస్థలతో పాటు ఆసుపత్రిలో పని చేసే నర్సింగ్ సిబ్బంది కూడా ముందుకు వస్తున్నందుకు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అభినందించారు.బుధవారం నర్సింగ్ గ్రేడ్ 2 సూపరింటెండెంట్ సమీనా బేగం, షరీఫ్ దంపతులు 85 వేల విలువ చేసే కార్డియో టోకోగ్రఫి (సి టి) పరికరాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి కాన్పుల వార్డు కు గర్భిణులు పెద్ద సంఖ్య లో వస్తున్నారని చెప్పారు. ఈ పరికరం ద్వారా గర్భిణీ మహిళ లోని శిశువుల హార్ట్ బీట్ ఎంత వరకు నమోదు అవుతుందో తెలుస్తుందన్నారు. ఇలాంటి మిషన్ లు ఆరు అవసరం అవుతాయని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినట్లు ఆయన చెప్పారు. త్వరలో ఈ పరికరాలు అందుబాటులోకి వస్తాయన్నారు. నర్సింగ్ సూపరింటెండెంట్ సమీనా ముందుకు వచ్చి గొప్ప మనస్సుతో ఈ పరికరాన్ని అందచేశారని ఆయన అన్నారు. కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, ఏ ఆర్ ఎం ఓ డాక్టర్ గాయత్రీ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్, బయో మెడికల్ ఇంజినీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి డాన్స్ చేస్తున్న హన్సిక

వివిఐటిలో మై నేమ్ ఈజ్ శృతి చిత్రం యూనిట్ సందడి

ప్రజాశక్తి - తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో ఈనెల 17న విడుదల కానున్న మై నేమ్ ఈజ్ శృతి చిత్రం యూనిట్ బుధవారం సందడి చేసింది. కథానాయిక హన్సిక కీలక పాత్రలో వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై రూపొందిన చిత్రం విడుదల సందర్భంగా యూనిట్ బృందం కళాశాలను సందర్శించింది. విద్యార్థులతో కలిసి హన్సిక డాన్స్ చేసింది. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు విద్యార్థులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వాస్తవ ఘటనలను ఆధారంగా చిత్రం రూపుదిద్దుకుందన్నారు హన్సిక మాట్లాడుతూ సామాజిక అంశాలే ప్రధాన ఉద్దేశంగా చిత్రంలో తెరకెక్కాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, కళాశాల అధ్యాపక బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాలో ఎస్ఎస్ఆర్-2024 డ్రాఫ్ట్ జాబిత ప్రదర్శించిన తరువాత అందించిన అన్ని క్లైయిమ్ లను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా విచారించి పరిష్కరించేలా ఈఆర్వోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జెసి రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావుతో కలిసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆప్ నాయకులు డాక్టర్ టి.సేవాకుమార్ బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, బిజెపి నాయకులు ఆర్.భాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు బి.సునీల్ కుమార్, టిడిపి నాయకులు కె.శివరామయ్య పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో ఫోటో సిమిలర్ ఎంట్రీలు, డెమోగ్రఫిక్ సిమిలర్ ఎంట్రీలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభించటం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో జీరో డోర్ నెంబరు లేకుండా పూర్తి స్థాయిలో సవరణలు చేయటం జరిగిందని, ఇంకా ఎక్కడైనా ఉంటే వెంటనే సవరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సంఘం విధులైన ఓటర్ల వెరిఫికేషన్‌కు ఖచ్చితంగా బీఎల్‌ఓలు సచివాలయ ఉద్యోగులు మాత్రమే క్షేత్ర పరిశీలన చేస్తున్నారని, దీనిపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్, జీఎంసి అడిషనల్ కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విజయానికి అడ్డదారులు ఉండవు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగంలో విజయం సాధించడానికి అడ్డదారులు లేవని, నిజాయితీగా కష్టపడి పనిచేస్తేనే విజయం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖలో నూతనంగా నియమితులైన జూనియర్ అసిస్టెంట్స్ కమ్ కంప్యూటరు అసిస్టెంట్స్, కారుణ్య నియామకాలు పొందిన జూనియర్ అసిస్టెంట్లకు మూడు రోజులు నిర్వహించే శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన శిక్షణలో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా నియమితులైన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి పనిచేస్తున్న శాఖ అని, బర్త్ సర్టిఫికెట్ నుండి డెత్ సర్టిఫికెట్ వరకు, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు, పొలాలకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు తదితర సర్టిఫికెట్స్ జారీకి రెవెన్యూ అధికారులతో సామాన్య ప్రజలకు ఏదో ఒక రూపంలో అవసరం వుంటుందన్నారు. వివిధ కారణాలతో మన దగ్గరకు వచ్చిన ప్రజలతో ఉద్యోగి బాధ్యతగా హుందాగా వ్యవహరించాలన్నారు. బ్రిటీష్ ఏర్పాటు చేసిన రెవెన్యూ వ్యవస్థను వంద ఏళ్ల తర్వాత భూముల రీసర్వే ద్వారా మార్పులు చేస్తున్నారన్నారు. రెవెన్యూ అంశాలు ఒకపట్టాన అర్థం కావన్నారు. ఈ శిక్షణలో అర్థం కాని విషయాలను అడిగి తెలుసుకోవాలన్నారు. రెవెన్యూ శాఖతో ప్రజలకు వున్న ఇబ్బందులు ఏమైతే ఉన్నాయో అర్థం చేసుకోవాలని వాటిని పరిష్కరించడంపై దష్టి పెట్టాలన్నారు. జూనియర్ అసిస్టెంట్లు ఫైల్ మేనేజ్మెంట్, ఆఫీసు నోట్ ఎలా రాయాలి, దానిని పైస్థాయి అధికారులకు ఎలా పంపాలనే విషయాలను శిక్షణ తరగతులలో నేర్చుకో వచ్చన్నారు. రాంగ్‌రూట్‌లో వెళ్ళి తప్పులు చేయవద్దని, తప్పులు చేసిన వారు ఎప్పుడైనా దొరుకుతారని, ఇందుకు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు.ఉద్యోగులు డిస్ట్రిక్ట్ ఆఫీసు మాన్యువల్‌ను ఖచ్చితంగా ఫాలో అవ్వాలన్నారు. ఉద్యోగులు తమ ఉద్యోగ నిర్వహణలో నిజాయితీగా పనిచేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, రిటైర్డ్ ఆర్డీఓ ఇస్మాయిల్, కల్కటరేట్ ఏ.ఓ పూర్ణచంద్రరావు ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గుంటూరు అందరి బాధ్యత : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

స్వచ్ఛ గుంటూరు ప్రతి ఒక్కరి భాధ్యత అని, గార్బేజ్ ఫ్రీ సిటి లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో కృషి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ చాంబర్‌లో ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్ అధికారులతో నగరంలో పారిశుధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, తరలింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా జరగాలని, కార్మికులు, శానిటేషన్ కార్యదర్శులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరింత భాధ్యతగా పిన్ పాయింట్ ప్రకారం విధులు నిర్వహిస్తే స్వచ్ఛ నగరంగా గుంటూరు మారుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఇంటింటి చెత్త సేకరణ ద్వారా వ్యర్థాలను రోడ్లపై, కాల్వల్లో వేయకుండా కృషి చేస్తే గుంటూరు గార్బేజ్ ఫ్రీ సిటి అవుతుందన్నారు. ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను తడి, పొడి వేరుగా ఇచ్చేలా కార్యదర్శులు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రధాన కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని, కాల్వల్లో వ్యర్థాలు వేసే షాపులను సీజ్ చేయాలని స్పష్టం చేశారు. వీధి వ్యాపారుల నుండి చెత్త సేకరణకు ప్రత్యేక సమయం కేటాయించాలని, రోడ్ల మీద వ్యర్థాలు వేసే వారికి అపరాధ రుసుం విధించాలన్నారు. వ్యాపార సంస్థల నుండి వ్యర్థాలు సేకరించే కాంట్రాక్టర్లు ప్రతి రోజు సేకరణ చేస్తుంది, లేనిది పరిశీలించాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ చేసే సమయంలోనే ఆర్.ఎఫ్.ఐ.డి.ట్యాగ్ లను స్కాన్ చేయాలని, స్కానర్లు మరమ్మతు ఉంటే వెంటనే చేయించాలన్నారు. ఎస్.ఐ.డివిజన్ల వారిగా రూట్‌మ్యాప్ ప్రకారం చెత్త తరలింపునకు వాహనాలు వచ్చేలా వెహికిల్‌షెడ్ అధికారులు చూడాలని, ఎక్కడైనా సమస్య ఏర్పడితే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వీపింగ్ యంత్రాల పని తీరుపై రోజువారి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ-ఆటోలు పక్కాగా పని చేసేలా చార్జింగ్ పాయింట్స్ లో సమస్యలు లేకుండా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆటోలకు జిపిఎస్ ట్రాకర్లు ఉండాలన్నారు.సమావేశంలో ఎస్ఈ భాస్కర్, డిప్యూటీ కమిషనర్ రవీంద్ర, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, ఈఈ కొండారెడ్డి, డిఈఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ దుర్గా ప్రసాద్, బయాలజిస్ట్ మధుకుమార్, యస్.యస్.లు రాంబాబు, ఆనందకుమార్, ఆయుబ్ ఖాన్ పాల్గొన్నారు.

వైసిపి ఆగడాలపై ఉమ్మడి పోరు

టిడిపి, జనసేన నేతల ప్రకటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో వైసిపినేతల ఆగడాలపై ఉమ్మడిగా పోరాడాలని టిడిపి, జనసేనపార్టీల నాయకులు నిర్ణయించారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి జనసేన నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. పశ్చిమ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కోవెలముడి రవీంద్ర (నాని), జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఇప్పటికే ప్రకటించిన మేనిఫెస్టో అంశాలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నామని రవీంద్ర, బోనబోయిన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితా పరిశీలించి వైసిపి అక్రమాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళతామని అన్నారు. జనసేనజిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితా అవకతవకల మీద పోరాడతామని, డివిజన్ల వారిగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు. మాణిక్యాల రావు, ఆళ్ల హరి, మామిడి రాము, కన్నా రజిని, విజయలక్ష్మి, శ్రీనివాస్ రావు,రమాదేవి, అనసూర్య, దాసరి లక్ష్మి దుర్గా, కిరణ్ బాబు, కనకాచారి, కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వర ప్రసాద్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, కనపర్తి శ్రీనివాస్ రావు, సుఖవాసి శ్రీనివాస్ రావు, మద్దిరాల మ్యాని, మానుకొండ శివ ప్రసాద్, కసుకుర్తి హనుమంతరావు, రావిపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.